# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

మంగళవారం | 14 | మే | 2024

పేజీలు: 5


## పోలింగ్ బూత్‌లను సందర్శించిన మునుగోడు ఎమ్మెల్యే



నాంపల్లి,మే, 13 (ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా నాంపల్లి మండలంలోని 32గ్రామ పంచాయతీ లో 47పోలింగ్ బూత్ లలో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 303, 305 పోలింగ్ బూత్ లను, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మధ్యహాన సమయంలో సందర్శించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల ప్రశాంతంగా జరుగుతున్నట్లు పోలింగ్ బూత్ అధికారులు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే పోలింగ్ పర్సంటేజ్ అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల జడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరాజు రెడ్డి, పానగంటి వెంకన్న గౌడ్ ,కుంభం కృష్ణారెడ్డి, గజ్జెల శివారెడ్డి, తదితరులు ఉన్నారు.

# భువనగిరిలో గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**72.34 శాతం పోలింగ్ తో భువనగిరి రాష్ట్రంలో ప్రథమ స్థానం**

**మునుగోడు నియోజకవర్గంలో 79 శాతం పోలింగ్**

**మొదటిసారి కులాల వారీగా విడిపోయిన ఓటర్లు...**

**ద్వితీయ స్థానం కోసం బిజెపి, బిఆర్ఎస్ పోటీ**

**కాంగ్రెస్ వైపు మైనార్టీలు, గిరిజనుల మొగ్గు..**

**బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య వైపు గౌడ సామాజికం**

**బిఆర్ఎస్ క్యామ మల్లేష్ వైపు యాదవ సామాజికం**



సంస్థాన్ నారాయణపురం, మే 13, (ప్రజాజ్యోతి) : సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం 72. 34 శాతం పోలింగ్ తో రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని ఆక్రమించారు. రాష్ట్రంలోని మొత్తం 17 పార్లమెంటు స్థానాలలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు అధిక శాతం ఓటింగ్ లో పాల్గొని రికార్డు సృష్టించారు. 39 శాతం ఓటింగ్ తో హైదరాబాద్ మళ్లీ వెనకబడి పోయింది. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మునుగోడు 79 శాతం ఓట్ల పోలింగ్ తో మొదటి స్థానంలో

..మిగతా 2లో



## మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**73.29 శాతం పోలింగ్ నమోదు**

**పోలింగ్ సరళిని పర్యవేక్షించిన రాష్ట్ర అబ్జర్వర్ ముఖేష్ కుమార్ ఎం. ఎస్**

మిర్యాలగూడ, మే 13, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్లో సోమవారం జరిగిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా విజయవంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని 264 పోలింగ్ కేంద్రాలలో సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది.సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ శాతాన్ని పరిశీలించినట్లయితే 73.29 శాతం

..మిగతా 2లో

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

**కోదాడలో పోటెత్తిన ఓటర్‌లు**

**కోదాడ సెగ్మెంట్లో ...శాతం పోలింగ్**

**కోదాడ లో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి**

**తొలుత అక్కడక్కడా మొరాయించిన ఇవియం లు...స్పందించిన ఎన్నికల అధికారులు**

**సాఫీగా కొనసాగిన పోలింగ్**

**కోదాడ లో పోలింగ్ సరళి పరిశీలించిన నలగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సైదిరెడ్డి**

**అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి**

**ఓటు హక్కు వినియోగించుకున్న మాజీలు వేనేపల్లి, బొల్లం**

**కోదాడ టౌన్ మే 13 (ప్రజాజ్యోతి):** కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్లో నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఐదున్నర గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభం కాగా అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించాయి .కాగా కోదాడ ఆర్టీవో స్పందించి బెల్ ఇంజనీర్ల ద్వారా, మాస్టర్ ట్రైనర్ల ద్వారా యంత్రాల్లో లోపాలను సవరించి పోలింగ్ సజావుగా సాగేందుకు తీవ్రంగా కృషి చేశారు. కోదాడ సెగ్మెంట్లో తొలి రెండు గంటల్లో మందకుడిగా కొనసాగిన పోలింగ్ ఆ తర్వాత ఊపు అందుకుంది. వాతావరణం మారి చల్లబట్టంతో ఓట్లు వేసేందుకు జనం పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎలక్షన్ కమిషన్ ఓటర్ల ను చైతన్య పరిచేందుకు యువ మోడల్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో చైతన్యవంతులై ఓటింగ్ పోటెత్తారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా..... శాతం పోలైనట్లు ఎన్నికల సహాయక రిటర్నింగ్ అధికారి

..మిగతా 2లో





# మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**మొదటి పేజీ తరువాయి...**

పోలింగ్ నమోదైనట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మిర్యాలగూడ ఆర్డిఓ జి. శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. మిర్యాల నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,36,343, కాగా ఉదయం 9-00 గంటల వరకు 12.55 శాతం పోలింగ్ నమోదు కాగా 29,682 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 11 గంటల వరకు 29.63 శాతం పోలింగ్ నమోదు కాగా 70,044 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు 45.40 శాతం పోలింగ్ నమోదు కాగా 1,07,294 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల వరకు 54.72 శాతం పోలింగ్ నమోదు కాగా 1,29,319 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు 70.25 శాతం పోలింగ్ నమోదు కాగా 1,66,046 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక గంట పోలింగ్ గడువును పెంచడంతో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 6 గంటల వరకు 73.29 శాతం పోలింగ్ నమోదు కాగా 1,73,217 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**రాష్ట్ర సాదారణ పరిశీలకుని పర్యవేక్షణ :-**

మిర్యాలగూడ నియోజకవర్గం లోని మిర్యాలగూడ మండల పరిధిలోగల పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని రాష్ట్ర జనరల్ అబ్జర్వర్ ముఖేష్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ తుంగపాడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. మోడల్ పోలింగ్ స్టేషన్, దివ్యాంగుల కొరకు ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఆయా పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. ఆయన వెంట మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు, అధికారులు పాల్గొన్నారు.




# భువనగిరిలో గెలుపుపై ఎవరి దీమా వారిదే

**మొదటి పేజీ తరువాయి...**

నిలిచింది. సంస్థాన్ నారాయణపురం మండలంలో 85 శాతం పోలింగ్ జరిగింది.

గెలుపు పై ఎవరి బీమా వారిదే...

భువనగిరి పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలు ఎవరికి వారే గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నాయి. మొదటిసారిగా భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కులాల వారీగా ఓటర్లు విడిపోయారని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ వైపు గత ఓటు బ్యాంకుతో పాటు అత్యధికంగా మైనార్టీలు, గిరిజనులు మొగ్గ చూపినట్లు తెలుస్తోంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీ లోకి టిఆర్ఎస్, బిజెపి ఇతర పార్టీల నుంచి పలువురు నేతలను, కార్యకర్తలను చేర్చుకున్నారు. గత ఓటర్లకు తోడు అదనంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు చేరడంతో గెలుపు పై కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి దీమాను వ్యక్తం చేస్తున్నారు. బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం గౌడ సామాజిక వర్గం ఓటర్లు అత్యధికంగా మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. దీనికి తోడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షా, జెపి నడ్డా వంటి హేమా హేమీల తో సభలు పెట్టించడం ద్వారా గెలుపు పై మరింత దీమాను వ్యక్తం చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కురుమ, యాదవ సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేశంను నిలబెట్టింది. ఇతనికి కురుమ యాదవ సామాజిక వర్గం ఓటర్లు మొగ్గు చూపినట్లుగా తెలుస్తోంది. ఆయా పార్టీల నాయకులు తమ పాత ఓట్లకు అదనంగా తమ కుల సామాజిక ఓట్లు లభిస్తున్నాయని సంతోషంలో ఉన్నట్లు తెలుస్తోంది. కానీ ఎన్నికల్లో అన్ని పార్టీల అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు తామంటే తామే గెలుస్తామని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో కుల సామాజిక పరిణామాలు గెలుపు పై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తుంది. గతంలో ఆయా పార్టీలకు ఉన్న ఓట్లు కు తోడు కుల సామాజిక ఓట్లు ఈ ఎన్నికల్లో గెలుపు ఓటములను తారుమారు చేయనున్నట్లుగా తెలుస్తుంది.

# ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు










**మొదటి పేజీ తరువాయి...**

ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు.

**కోదాడలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్ దంపతులు...**

కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల గ్రెస్ వ్యాలీ స్కూల్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరం మంత్రి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలింగ్ శాతం మందకొడిగా ఉందని ఆవే

# ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

చింతపల్లి మే 13 (ప్రజాజ్యోతి) లోకసభ ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ పర్వం ప్రశాంతంగా ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలో 17 లోకసభ స్థానాలకు ఉదయం 7 గంటలకు నుండీ పోలింగ్ నిర్వహించగా సాయంత్రం 6 గంటలవరకు కొనసాగింది.చింతపల్లి మండలంలోని 57 పోలింగ్ కేంద్రాలకు 43774 మంది ఓటర్లు ఉండగా అందులో 33591 మంది మాత్రమే ఓట్లు ఉపయోగించుకున్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు చెబుతున్నారు..



# ప్రశాంతంగా జరిగిన ఎన్నికలు తమ ఓట్లను వినియోగించుకున్న సామాన్య ప్రజలు

భువనగిరి,మే13 (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం ఉదయం 7:00గంటల నుండి సాయంత్రం 6:00గంటల వరకు భువనగిరి పట్టణం లోని పలు పోలింగ్ బూత్ సెంటర్ లో మహిళలు,వృద్దులు, స్వచ్ఛందంగా తమ ఓట్లను క్యూ లైన్ లో నిలబడి వినియోగించుకున్నారు

7అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 18,8,525ఓటర్లు ఉన్నారు. భువనగిరి నియోజకవర్గం వ్యాప్తంగా 74.24%ఓట్లు పోలయ్యాయి గతం లో కంటే పోలింగ్ శాతం ఈసారి పెరిగింది.కాంగ్రెస్.బి ఆర్ ఎస్,సిపిఐఎం బీజేపీ పార్టీ లకు చెందిన,కార్యకర్తలు పోలింగ్ బూత్ ల వద్ద తమ తమ అభ్యర్థులకు ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించడం జరిగింది.



# ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

**ఎమ్మెల్యే బిఎల్ఆర్, మాజీ జడ్పీ చైర్మన్ రవికుమార్, మాజీ ఎమ్మెల్యే లు ,మాజీ ఎమ్మెల్సీ, చైర్మన్ లు**



మిర్యాలగూడ, మే 13, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం మిర్యాలగూడ లో ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో గల పోలింగ్ కేంద్రంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆయన సతీమణి బత్తుల మాధవి, కుమారుడు ప్రసన్న కుమార్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడి రవికుమార్ అశోక్ నగర్ పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు,సతీమణి జయ, యువనేత నల్లమోతు సిద్ధార్థ లు పట్టణంలోని డౌహిల్ స్కూల్ పోలింగ్ బూత్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ పోలింగ్ బూత్ లో మాజీ ఎమ్మెల్సీ చీఫ్ విప్ ధీరావత్ భారతీరాగ్యానాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు కర్నాటి రమేష్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో గల 64 పోలింగ్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.







# ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు**

పాలక వీడు, మే 13(ప్రజా జ్యోతి ): పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు సోమవారం నాడు జాన్ పహాడ్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారుఈ సందర్భంగా ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ జాన్ పహాడ్, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు.ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటును వేసి తమకు ఇష్టమైన నాయకుని ఎంచుకోవాలని జాన్ పహాడ్ గ్రామం,మండలంలోని అన్ని గ్రామాల్లో 90% ఓటింగ్ శాతం పెంచాలని కోరారు.మంచి ప్రజా ప్రతినిధిని ఎన్నుకొని దేశ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.



# ఓటేసేందుకు పోటెత్తిన ఓటర్లు..
# ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికల సమయం

**ఊపిరి పీల్చుకున్న అధికారులు తుంగతుర్తి నియోజకవర్గం లో74 శాతంఓటింగ్ శాతం నమోదు**

తుంగతుర్తి మే 13 (ప్రజా జ్యోతి) : లోక్ సభ ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ పర్వం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ నిర్వహించగా... కొన్ని ప్రాంతాల్లో నాలుగు గంటలకే పోలింగ్ ముగియగా.. మిగతా అన్ని ప్రాంతాల్లో ఆరు గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. అయితే పోలింగ్ ముగిసే చివరి సమయంలో ఓటర్లు పోలింగ్ బూతులకు పోటెత్తారు. క్యూలైన్లో ఉన్న ఓటర్లందరికి ఓటు వేసే అవకాశం అధికారులు కల్పించారు.తుంగతుర్తి నియోజకవర్గం లో 75 శాతం ఓటింగ్ నమోదైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి జిల్లా అదనపు కలెక్టర్ జి.ఎస్ లతా తెలిపారు. నియోజకవర్గంలోని మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రశాంతంగా ఓటింగ్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు వాటిని తొలగించి వేరే ఈవీఎంలు ఏర్పాటు చేయడంతో అరగంట వరకు పోలింగ్ ఆలస్యమైంది. మొత్తానికి నియోజకవర్గంలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో ఎన్నికల ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని తెలిపారు. తుంగతుర్తి మండలంలో 73.25శాతం. నూతనకల్ మండలంలో73.39-శాతం. మద్దిరాల మండలంలో72.00-శాతం. నాగారం మండలం 71.89 శాతం అర్వపల్లి మండలం లో77.64-శాతం తిరుమలగిరి మండలంలో75.69-శాతం అడ్డగూడూరు మండలంలో74.7-శాతం మోత్కూరు మండలంలో75.12-శాతం శాలిగౌరారం మండలం లో73.20-శాతం నమోదయినట్లు ఆమె చెప్పారు. ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ తో పాటు మైక్రో ఆర్ అబ్జర్వర్ల పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా జరిగినట్లు తెలిపారు. ఈ మేరకు తాను నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఓటింగ్ సరళిని సమీక్షించినట్లు తెలిపారు.





# జిన్నారెడ్డి ఫౌండేషన్ ఆర్థిక చేయూత..

పాలక వీడు, మే 13(ప్రజా జ్యోతి ): సూర్య పేట జిల్లా పాలక వీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామం లో నిరు పేదలకు అండగా జిన్నారెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు ఉంటుందని ఆ సంస్థ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం తన స్వాగ్రామంలో గత నెలలో చెట్టుపై నుండి పడి ప్రమాదవ శాత్తు గాయపడిన గీతా కార్మికుడు అంతటి శంకరయ్య కు వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు సహాయం చేశారు. అదే గ్రామానికి చెందిన చిలుముల భద్రయ్య భార్య సోమమ్మ స్వర్గస్తులయితే విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి దశదిశకర్మకు 5000 రూపాయలు సహాయం చేశారు... ఆనంతరం అయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికీ జిన్నారెడ్డి ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని, ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు... ఈ కార్యక్రమం లో గ్రామస్తులు సింగమోహన్ రావు,భూపాల్ రెడ్డి, జిన్నారెడ్డి సైదిరెడ్డి, రవి, అభిమళ్ళ సైదులు, నెకరికంటి జాన్, బాబు, పులి వెంకన్న, కాకునూరి నాగయ్య, సాయిలు జిన్నారెడ్డి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న డాక్టర్. చినుకాని శివప్రసాద్

చౌటుప్పల్ మే 13 ( ప్రజా జ్యోతి ) సహస్ర ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చినుకాని శివప్రసాద్ తన స్వగ్రామం పంతంగి లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు బుల్లెట్ కన్నా విలువైందన్నారు. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడు మాత్రమే ప్రజా సమస్యలపై నాయకులను ప్రశ్నించగలుగుతామన్నారు. ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం కల్పించినటువంటి అత్యంత విలువైనటువంటి ఓటును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

**నాంపల్లి మండల వ్యాప్తంగా పోలింగ్ 81.46 శాతం నమోదు**



నాంపల్లి, మే ,13(ప్రజాజ్యోతి): భారత పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా భువనగిరి పార్లమెంటు మునుగోడు నియోజకవర్గం పరిధిలో నాంపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీలో 47 పోలింగ్ బూత్ లలో సోమవారం సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7గంటలకు మొదలై, సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. 47పోలింగ్ బూత్ లలో మండల వ్యాప్తంగా ఓవరాల్ గా.. 81.46శాతం ఓట్లు నమోదైనట్లు ఎన్నికల అధికారులు పీఓ తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికలు తుది ఫలితాలు వచ్చే నెల జూన్ 04 న ఫలితాలు వెల్లడిస్తారని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా ఎండలు మండిపోతున్నాయనీ ప్రభుత్వం గంట గడువు పొడగించడంతో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

**కాంగ్రెస్ గెలుపు ఖాయం చిన్న వెంకట్ రెడ్డీ**

నేరేడుచర్ల మే 13(ప్రజా జ్యోతి) నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామంలో పార్లమెంటు ఎన్నికలు ఎటువంటి అవకతకలు లేకుండా సజావుగా జరిగాయి నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు చిన్న వెంకట్ రెడ్డి తమ ఓటును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కాంగ్రెస్ గెలుపు ఖాయం అని అన్నిచోట్ల పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి అన్నారు మొత్తం ఓటర్ల సంఖ్య 2083 కాగా పోలైన ఓటర్ల సంఖ్య 1678 పూర్తి అయినాయి




## నాగారం మండలం లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

నాగారం మే13 ప్రజా జ్యోతి: నాగారం మండల పరిధిలో నీ అన్ని గ్రామాలలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినాయి. ఎన్నికల అధికారులు పోలీసులు పటిష్టమైన బందోబస్తు మధ్య ఎన్నికలు ఎటువంటి అవాంఛనీల సంఘటన జరగకుండా ప్రశాంతంగా ముగిసే విధంగా చర్యలు చేపట్టారు. మండలంలో మొత్తం 24246 ఓట్లకు గాను 17430 ఓట్లు పోలయినాయి. మహిళలు 8624 పురుషులు 8804 థర్డ్ జెండర్ 02 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలాల మొత్తం 71.89 శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. తాసిల్దార్ బ్రహ్మయ్య,ఎస్సై వెంకట్ రెడ్డి చాకచక్యంగా వ్యవహరించి పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూ సమస్యాత్మక గ్రామాలలో కూడా ఎటువంటి గొడవలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు.



## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

గరిడేపల్లి మే 13(ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గరిడేపల్లి మండల పరిధిలో 57 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.అన్ని పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు మధ్యాహ్నం వరకు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. మధ్యాహ్నం తర్వాత దూర ప్రాంతాల నుంచి నుంచి ఓటర్లు సాయంత్రం తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కూడా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.కాగా మండల పరిధిలో 46145 ఓట్లు ఉండగా 35923 ఓట్లతో పోలింగ్ శాతం 77.85% నమోదయ్యాయి.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రామన్నపేట మే 13 ప్రజా జ్యోతి. రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు ఈ సంఘటన ఆదివారం రాత్రి సర్నేనీగూడెం శివార్లో జరిగింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం నేరేడు గ్రామానికి చెందిన వరికుప్పల నాగేష్ 23 సంవత్సరాలు సర్నేనీగూడెంలోని తన బంధువుల ఇంటికి బొడ్రాయి పండుగలో పాల్గొనేందుకు వెళ్ళాడు ఆదివారం రాత్రి బైక్ పై స్వగ్రామానికి బయలు దేరాడు ప్రాథమిక పాఠశాల సమీపంలో అజాగ్రత్తగా పార్కింగ్ చేసి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో బలంగా గాయాలు అయ్యాయి చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రి కి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు మృతుని మామ వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ ఐ యాదయ్య తెలిపారు.

## వినూత్న రీతిలో పోలింగ్ బూత్

హుజూర్ నగర్ మే 13 (ప్రజా జ్యోతి)హుజూర్ నగర్ గర్ల్స్ హైస్కూల్లో వినూత్న రీతిలో అందర్నీ ఆకట్టుకునే విధంగా పోలింగ్ బూత్ ని తయారుచేసిన ఎన్నికల అధికారులు ఓటర్ల కోసం సాదర స్వాగత తోరణాలు. వెల్కమ్ పలికే చోట బీమ్ వేషాల్లో మనుషులు వెయిటింగ్ హాల్ మజ్జిగ తోపాటు స్వీట్ల పంపిణీ రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలకడంతో ఆహ్లాదకర వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లు...




## నిడమనూరులో ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

నిడమానూరు, మే 13(ప్రజాజ్యోతి):నిడమనూరు మండలంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. లోక్ సభ ఎన్నికలు సందర్భంగా ఓటర్లు, యువకులు , వృద్ధులు, వికలాంగులు, పలువురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అదేవిధంగా నల్లగొండ బిఎస్పి పార్టీ అభ్యర్థి విరిగినేని అంజయ్య నిడమానూరులో ఓటుహక్కును వినియోగించుకున్నారు.అదేవిధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నిడమనూరు మండల బంకాపురంలో 87పోలింగ్ కేంద్రంలో ఈవిఎం లు అర్థం గంట మొరాయించడంతో 7:30నిమిషాలకు ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది.

**-పార్లమెంటు ఎన్నికల్లో మండలంలో క్రాస్ ఓటింగ్ ..**

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా నిడమనూరు మండలం శాఖాపురం గ్రామంలో గత నాలుగు, ఐదు రోజుల క్రితం మాజీ సిఎల్పీ నాయకుడు కుందూరు జానారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మరి కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరారు ...నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని శాఖాపురం గ్రామంలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధి పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకొని తిరిగి వచ్చే క్రమంలో ఈ ప్రజాప్రతినిధి ఓటర్లను కారు గుర్తుకు ఓటు హక్కు



వినియోగించుకున్నావా... ఓటర్లను హస్తం గుర్తుకు వేయవద్దు...కారు గుర్తుకే వేయాలని... అనే సంభాషణ ఓటర్లుతో మాట్లాడుతుండగా మరో మాజీ ప్రజాప్రతినిధి కంటే పడడంతో కాబట్టి పేరుకే కాంగ్రెస్ పార్టీలో చేరారు...కాని ఓట్లు మాత్రం బిఆర్ఎస్ పార్టీకే క్రాస్ ఓటింగ్ ఓటు హక్కును వినియోగించుకున్నారని విశ్వసనీయ సమాచారం.అదేవిధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన యువత కూడా బిజేపికీ క్రాస్ ఓటింగ్ జరిగినట్లు సమాచారం తెలుస్తున్నది.ఇది ఇలా ఉంటే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన కొందరు మాత్రం బిజేపి, బిఆర్ఎస్ లకు క్రాస్ ఓటింగ్ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం.



# ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

సంస్థాన్ నారాయణపురం, మే 13, (ప్రజాజ్యోతి) : సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం లింగంవారి గూడెం లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దంపతులు , మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి, చెల్లమల









నరసింహారెడ్డి లు స్వగ్రామం మల్లారెడ్డిగూడెం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, సర్వేల్ గ్రామంలో జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్ లు తమ ఓటు హక్కును నియమించుకున్నారు.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఓట్లు

అనంతగిరి మే13హా(ప్రజా జ్యోతి)




మండలంలోని వివిధ గ్రామాలలో లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు శాంతియుతంగా ఓటును 80.223 శాతం వినియోగించుకున్నారు. కొన్ని ఓటింగ్ కేంద్రాల్లో ఓటింగ్ యంత్రాలు ప్రారంభ సమయంలో ఈవీఎంలు తెరుచుకోవడం కొంత జాప్యం జరగడంతో అధికారులు అప్రమత్తమై సమస్యలను నివారించగలిగారు. అనంతరం ఓటింగ్ ప్రారంభించారు. మండలం మొత్తం ఓటర్ల సంఖ్య 25565 ఉండగా పురుషులు10025, మహిళలు10484 మొత్తం కలిపి 20509 మంది పూర్తిస్థాయిలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటును వినియోగించుకున్నారు. మండలంలోని శాంతినగర్ ఓటింగ్ కేంద్రాన్ని అందంగా ముస్తాబు చేయడం పలువురు ఓటర్లను ఆకర్షించింది. మండలంలోని ఓటింగ్ కేంద్రాలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఎన్నికలు సజావుగా సాగేందుకు విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు.

# మేము అనుకున్న దాని కంటే ఎక్కువగానే ప్రజాస్పందన

**భారీ మెజార్టీ తథ్యం – కుందూరు రఘువీర్ రెడ్డి**





మిర్యాలగూడ, మే 13, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల నుండి తాము ఆశించిన దాని కంటే ఎక్కువగా స్పందన వ్యక్తం అవుతుందని, ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీ తథ్యమని నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. పోలింగ్ సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని పలు పోలింగ్ బూతులలో స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తో కలిసి ఎన్నికల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్కు కంచుకోటగా ఉన్న మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్లో ప్రజాస్పందన అపూర్వంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ అమలు చేసిన ఆరోగ్యారెంటీ పథకాలు, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష ప్రజల నుండి వ్యక్తమవుతుందన్నారు. నల్లగొండ పార్లమెంటు పరిధిలో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వస్తుందని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తమ గెలుపు ఏనాడో డిక్లేర్ అయిందని, మెజారిటీ కూడా ఊహించిన దాని కంటే భారీగా వస్తుందని అన్నారు. వారి వెంట కాంగ్రెస్ శ్రేణులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.



# హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**నియోజకవర్గ వ్యాప్తంగా నమోదైన పోలింగ్ శాతం 76.30**
**విల్ చైర్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న వృద్ధులు,వికలాంగులు..**

హుజూర్ నగర్ మే 13 (ప్రజా జ్యోతి) : లోక్ సభ ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ పర్వం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. నల్గొండ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గం లో ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ నిర్వహించగా ఆరు గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. అయితే పోలింగ్ ముగిసే చివరి సమయంలో ఓటర్లు పోలింగ్ బూతులకు పోటెత్తారు. క్యూలైన్లో ఉన్న ఓటర్లందరికి ఓటు వేసే అవకాశం అధికారులు కల్పించారు.హుజూర్ నగర్ నియోజకవర్గం లో 76.30 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నియోజకవర్గంలోని మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రశాంతంగా ఓటింగ్ నిర్వహించినట్లు తెలిపారు.మొత్తానికి నియోజకవర్గంలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో ఎన్నికల ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ బూత్ ల సంఖ్య 308 పోలింగ్ లొకేషన్ 177సమస్యాత్మక బూత్ లు 45 మొత్తం రూట్స్.29 సెక్టార్ఆఫీసర్స్29రూట్ ఆఫీసర్ 29 పోలీస్ రూట్ ఆఫీసర్ 29పోలింగ్ ఆఫీసర్స్308అసిసెంట్ ఆఫీసర్స్308 పోలీస్ సిబ్బంది 678..విధులు నిర్వహించారు.

# ఓటు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



రామన్నపేట మే 13 ప్రజా జ్యోతి: రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 35 పోలింగ్ బూత్ లో ఓటు నమోదు చేసుకున్న సదాశివ దేవాలయ మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకుడు రాముని రమేష్ నాతోపాటు ఓటు వినియోగించుకున్న మండల పట్టణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

# మోతె మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

**ఊపిరి పీల్చుకున్న అధికారులు**
**ఓటేసేందుకు క్యూ లైన్ లో పోటెత్తిన ఓటర్లు**

మోతె మే 13( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మోతె మండల పరిధిలో 48 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు మధ్యాహ్నం వరకు బారులు తీరి ఎండను సైతం లెక్కచేయకుండా తమ ఓటు హక్కును యువకులు, వృద్ధులు,వికలాంగులు,పలువురు తమ యొక్క ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి ఓటర్లు సాయంత్రం వరకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో కూడా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మండలం పరిధిలో మహిళల ఓట్లు 14076, పోలవ్వా పురుషులు 14263, టోటల్ మొత్తం 28341 ఓట్లు తో పోలింగ్ శాతం 76% నమోదయింది .



# నాంపల్లిలో ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్

నాంపల్లి, మే ,13(ప్రజాజ్యోతి): మండలంలో పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోనీ పలు గ్రామాల్లో యువత తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించు కున్నారు. సందర్భంగా ఓటు వినియోగించుకున్న యువత మాట్లాడుతూ.. ఓటు వేస్తేనే ప్రశ్నించే హక్కు జవాబుదారితనం ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ఓటును బాధ్యతగా, కర్తవ్యంగా వినియోగించు కోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో క్యూ పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

